ప్రజాశక్తి
శుక్రవారం 19 డిసెంబర్ 2025
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

మళ్లీ భూ బాగోతం !

- కలెక్టర్ల సదస్సులో విశాఖ భూములపై చర్చ
- సమస్యలను తక్షణం పరిష్కరించాలన్న సిఎం చంద్రబాబు
- గత రెండు ప్రభుత్వాల్లో సిట్‌లు.. నివేదికలు మాత్రం బుట్టదాఖలు



విశాఖలోని సిట్ కార్యాలయం (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ అంతా విశాఖపైనే పెట్టినట్టు స్పష్టమవుతోంది. ఐటి, టూరిజం, భూములపై దృష్టి సారించినట్టు అర్థమవుతోంది. విశాఖపట్నంలో కొన్ని భూ వివాదాల్లో కొందరి రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందనే అంశంపై తనకు ఫిర్యాదులు అందాయని తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తీసుకెళ్లారు. ఆ భూ వివాదాల్లో రాజకీయ నేతల ప్రమేయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించవద్దంటూ జిల్లాల కలెక్టర్ల సదస్సులో బుధవారం సిఎం చంద్రబాబు ఆజ్ఞలు జారీ చేశారు. వంద శాతం భూ వివాదాలను పరిష్కరించి క్లియర్ డాక్యుమెంట్లను ప్రజలకు ఇవ్వాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని చెబుతూ జాయింట్ కలెక్టర్లు దృష్టిసారించాలని ఆదేశించారు. వాస్తవానికి ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజకీయ ప్రమేయంతోనే భూ కబ్జాలు, వివాదాలు సాగుతున్నప్పటికీ సిఎం మాత్రం కలెక్టర్ల నెత్తిన బాధ్యత పెట్టడం బుధవారం నాటి కలెక్టర్ల సదస్సులో ఆసక్తికర అంశంగా మారింది.

2017-19 మధ్య కాలంలో ప్రధాన భూ వివాదాలు... నివేదికలు బుట్టదాఖలు

మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, భీమిలి, ములగాడ, గోపాలపట్నం, సీతమ్మధార, రుషికొండ, సాగర్‌నగర్, గాజువాక, పరవాడ, పెందుర్తి ప్రాంతాల్లో భూ అక్రమాలు జరిగినట్లు ఈ కాలంలో రెవెన్యూ ఉన్నతాధికారులు గుర్తించారు. విశాఖ భూములపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను గత టిడిపి, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వాల హయాంలో రెండు దఫాలు వేశారు. రాజకీయ కారణాల వల్లే ఈ నివేదికలు బయటకు రాలేదన్నది అందరికీ తెలిసిందే. బడా నాయకుల పేర్లన్నిటినీ రెండు ప్రభుత్వాలూ గతంలోనే మాయం చేశాయి. గత వివరాల్లోకి వెళ్తే.. 2017లో ఐపిఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్‌తో సిట్ వేశారు. 2018లో ఈ బృందం ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. సుమారు 2400కుపైగా భూ పిర్యాదులు వచ్చాయి. సేవ్ విశాఖ పేరుతో వైసిపి (ప్రతిపక్షంలో ఉండి) హడావుడి చేసింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చింది. 2019 అక్టోబర్‌లో రిటైర్డ్ ఐఎఎస్ విజయ్‌కుమార్ నేతృత్వంలో ఆ ప్రభుత్వమూ సిట్ వేసింది. 2021 సెప్టెంబర్‌లో నివేదికను ప్రభుత్వానికి ఇవ్వగా దీంట్లో 400 ఎకరాల భూముల్లో అక్రమాలు జరిగాయని, 1580 పిటిషన్లను విచారించినట్లు కమిటీ పేర్కొంది. సుమారు 500 పిటిషన్లపై చర్యలు మిగతా 2లో..



నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు

బీమా రంగంలో ఎఫ్‌డిఐల పెంపు దారుణం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇన్సూరెన్స్ చట్టాల సవరణ బిల్లు - 2025ను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఐసిఇయు విశాఖపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బీమా రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐలు) పరిమితిని 74 శాతం నుంచి నూరు శాతానికి పెంచాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎల్ఐసి విశాఖపట్నం డివిజనల్ కార్యాలయం ఎదుట గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాదిత బిల్లు అమలులోకి వస్తే దేశ ప్రజల కష్టార్జిత పొదుపు నిధులను విదేశీ మూలధనానికి బదిలీ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజావ్యతిరేక బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. క్లాస్ - 1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన



మాట్లాడుతున్న వరప్రసాద్

కార్యదర్శి ఎంఎస్.సత్యం బాబు, బి.గణపతి రామ్, ఆర్.ఫణీంద్ర, తిరుమలరావు, బిటి.ప్రసాద్ మాట్లాడారు. యూనియన్ నాయకురాలు, ఎన్‌సిబిఇ సెక్రటరీ జనరల్ సుష్మ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. బీమా, బ్యాంకింగ్ రంగాల్లో ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.

ఆకట్టుకున్న బహుభాషా నాటకోత్సవాలు

▶ వార్త 8లో..

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

▶ వార్త 4లో..

'ఉపాధి హామీ'లో గాంధీ పేరు తొలగింపు తగదు

▶ వార్త 2లో..

సిఐటియు అఖిల భారత మహాసభ

ప్రచార గీతాల సీడీ ఆవిష్కరణ



ఆడియో సీడీని ఆవిష్కరిస్తున్న సత్యానంద్ తదితరులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో మొట్టమొదటిసారి జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభ ప్రచార నిమిత్తం ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో రూపొందించిన ఆడియో సీడీని గురువారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఉత్సాహపూరిత వాతా వరణంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా స్టార్ మేకర్ ఎల్.సత్యానంద్ హాజరై మాట్లాడారు. శ్రమజీవుల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సిఐటియు మహాసభ విశాఖలో జయప్రదం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు అఖిల భారత మహాసభలు కార్మికవర్గ కేంద్రమైన విశాఖలో జరగడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 1600 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. 4వ తేదీన విశాఖ రైల్వే స్టేషన్ నుండి భారీ కార్మిక ప్రదర్శన, ఉమెన్స్ కాలేజీ వద్ద బహిరంగ సభ ఉంటాయన్నారు. కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు రాష్ట్రాలలో కార్మికులను చైతన్యవంతం చేయడం కోసం ప్రజానాట్యమండలి 'ఉద్యమ కెరటాలు.. కార్మిక గీతాలు' సీడీని తయారు చేసిందన్నారు. నల్లి ధర్మారావు, మిగతా 2లో..

క్లీన్ అండ్ గ్రీన్‌గా అనకాపల్లి

20న చంద్రబాబు రాక నేపథ్యంలో చకచకా ఏర్పాట్లు



దుమ్ముపట్టిన రోడ్లను శుభ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - అనకాపల్లి రూరల్ : ఈ నెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంకు రానున్న నేపథ్యంలో అనకాపల్లి నుంచి కశింకోట వరకు పారిశుధ్య పనులు ఊపందుకున్నాయి. రోడ్ల పక్కన పచ్చదనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మొక్కల సంరక్షణ వంటి కార్యక్రమాలు చకచకా జరుగుతున్నాయి.

బాబు షెడ్యూల్ ఖరారు

ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి హెలీకాప్టర్‌లో చంద్రబాబు బయలుదేరి 11.15 గంటలకు అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామానికి చేరుకుంటారు. 11.15 నుంచి 11.25 గంటల వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలకనున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో తాళ్లపాలెం గ్రామానికి బాబు చేరుకుని 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 నుంచి 2.00 గంటల వరకు తాళ్లపాలెంలోని ప్రజా వేదిక వద్ద జరిగే సమావేశంలో పాల్గొని మాట్లాడతారు. మధ్యాహ్నం 2.45 నుంచి 3.45 గంటల వరకు కశింకోట మండలంలో ఏర్పాటు చేసిన కేడర్ సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. అనంతరం సాయంత్రం 3.55 గంటలకు తాళ్లపాలెం హెలీప్యాడ్‌కు చేరుకుని హెలీకాప్టర్ ద్వారా గుంటూరు జిల్లా ఉండవల్లికి వెళ్తారు.

మొదటి పేజీ తరువాయి..

మళ్లీ భూ బాగోతం !

తీసుకోవాలని ఈ కమిటీ కోరింది. కానీ చర్యలు తీసుకోలేదు. అప్పట్లో మంత్రులుగా ఆయా ప్రభుత్వాల్లో అధికారంలో కొనసాగిన ధర్మాన ప్రసాదరావు, గంటా శ్రీనివాసరావు వంటి వారిపై ప్రధాన భూ ఆరోపణలు వెల్లువెత్తాయి. రాష్ట్ర రెవెన్యూ ఉన్నతాధికారులు, కిందిస్థాయి రెవెన్యూ అధికారులు, సిబ్బంది వీరికి సహకారం అందించినట్లు అనుమానాలు వెల్లువెత్తగా కొద్దిమంది రెవెన్యూ సిబ్బందిపై చర్యలు కూడా తీసుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 2 లక్షల ఎంఎఫ్ఎంబి సర్వే నెంబర్లలో 17 వేల ఎకరాలకుపైగా భూముల సర్వే నెంబర్లు గల్లంతయ్యాయని తేలింది. భీమిలి నియోజకవర్గంలో ఓ నాయకుని అనుచరులపై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా భూ ఆరోపణలు ఎదుర్కొన్న వారిలో అనకాపల్లి మాజీ ఎంఎల్ఎ పీలా గోవిందసత్యనారాయణ, ప్రస్తుత ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్‌బాబు, వెలగపూడి సహా పలువురు రెవెన్యూ అధికారులూ ఉన్నారు. తర్వాత అధికారం చేపట్టిన వైసిపి ఏ ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు.

ప్రస్తుత ప్రభుత్వంలో.. ఐటి పేరుతో భూ పందేరం

విశాఖ రుషికొండపై తాజాగా కూటమి ప్రభుత్వం 21.16 ఎరాలను టిసిఎస్‌కు ఎకరా రూ.99 పైసలకు (ఈ భూముల వాస్తవ విలువ రూ.900 కోట్లు) ఇచ్చేసింది. 12 వేల ఉద్యోగాలు సదరు సంస్థ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి ఈ కంపెనీ ముంబయిలో ఇటీవలే 12 వేల మందిని తొలగించేసింది. అమెరికన్ కంపెనీ కాగ్నిజెంట్‌కు 22.19 ఎకరాలను ఎకరా 99 పైసలకే (వాస్తవంగా వీటి విలువ రూ.950 కోట్లు) ధారాదత్తం చేసింది. 8 వేల ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఈ కంపెనీ భారతదేశంలో 10700 మందిని ఇప్పటికే తొలగించింది. ఇలా ఐటి కంపెనీల పేరుతో విశాఖలో ఇప్పటికే భూపందేరం నడుస్తోంది. మరోపక్క విశాఖ సాగర తీరంలో రూ.2 వేల కోట్లు విలువ చేసే 14 ఎకరాలను లూలూ మాల్‌కి మార్కెట్ ధరలో 10 శాతం కంటే తక్కువకు చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చేసింది. ఆనందపురం మండలం తర్లువాడలో రూ.500 కోట్లు విలువ చేసే 300 ఎకరాల భూమిని గూగుల్ సంస్థకు దారాదత్తం చేసేస్తోంది. పేదల ఇళ్ల విషయంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోంది. గతంలో పేదల ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు జీవో తెస్తామని చంద్రబాబు సర్కారు చెప్పింది. సుమారు 8 వేల ఎకరాలకుపైగా పేదలకు ఇంకా పట్టాలు అందలేదు. పంచ గ్రామాల రైతులకూ న్యాయం జరగలేదు. ఇలాంటి ప్రాధాన్యతగల సమస్యలను కూటమి ప్రభుత్వం పక్కనపెట్టి తమకు కావాల్సిన వారికి భూములను చక్కబెట్టే కార్యక్రమం కొనసాగిస్తోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

సిఐటియు అఖిల భారత మహాసభ ప్రచార గీతాల సీడీ ఆవిష్కరణ

డి.దశరథ, చల్లా రవికుమార్, ఎం.చంటి, టి.పెద్దిరాజు, పి.మంగరాజు వంటి రచయితలు ఈ గీతాలను రచించగా, పి.సూర్యకుమారి, కె.ప్రేమజ్యోతి, ఐవి, ఎం.చంటి, పి.మంగరాజు, కె.గణేష్, ఆసు ప్రసాద్ ఆలపించారన్నారు. ఈ గీతాలు కార్మికులను ఉత్తేజపరిచే విధంగా ఉన్నాయన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికుల్ని కదిలించే విధంగా ఈ పాటలను రూపొందించామన్నారు. వంగపండు ప్రసాదరావు కుమారుడు దుష్యంత్ మాట్లాడుతూ విశాఖ పోరాటాల గడ్డ అని, ఇక్కడ సిఐటియు మహాసభలు జరగడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా తన తండ్రి రాసిన పాటలను ఆయన పాడి వినిపించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి.నరసింహారావు, కోశాధికారి కెఆర్‌కె.మూర్తి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రమణ, ఎం.చంటి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రమాదకరం



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చే ప్రయత్నాలను విరమించాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు జెవి.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జగదాంబ జంక్షన్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నూతన వైద్య కళాశాలల్లో పిపిపి విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రహిమాన్, నాయకులు కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.పైడిరాజు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు.

'ఉపాధి హామీ'లో గాంధీ పేరు తొలగింపు తగదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉపాధి హామీ చట్టంలో గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ గురువారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి హాసిని వర్మ మాట్లాడుతూ గాంధీ పేరు మార్చి తీసుకొచ్చిన తాజా బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం ఎంవిపి డబుల్ రోడ్డులో ఉన్న ఉపాధి హామీ ఇడి కార్యాలయానికి వెళ్లి అక్కడా నిరసన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, కమలాకర్, కెవి.సూర్యనారాయణ, ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

20న గాయత్రి కళాశాల గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల (అటామనస్) గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఈ నెల 20న నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యా పరిషత్ ఉపాధ్యక్షులు డి.దక్షిణామూర్తి, సభ్యులు ఆచార్య పి.రాజు గణపతి తెలిపారు. ఈ మేరకు గురువారం గాయత్రి కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గాయత్రి కళాశాల రుషికొండ క్యాంపస్‌లోని సెంట్రల్ ఆడిటోరియంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు డిగ్రీ ప్రదానోత్సవాన్ని' ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధుమూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కెయస్.బోస్, జివిపి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎ.సాయి రూప్, డి.పద్మజ పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ వితరణ

ప్రజాశక్తి-చింతూరు : చింతూరు క్రికెట్ అసోసియేషన్(సిసిఎ) క్రీడాకారులకు రాష్ట్రక్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి క్రికెట్ కిట్లను పంపారు. ఆ క్రికెట్ కిట్లను డిడిఒ విజయ్ కుమార్ గురువారం చింతూరు క్రికెట్ గ్రౌండ్‌లో చింతూరు క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఆయనకు వారంతా కృతజ్ఞతలు తెలియజేశారు.

రోగులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది, నర్సస్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని నిరుపేద రోగులకు, సేవా వార్డులోని అనాథ రోగులకు గురువారం రగ్గులను అందించారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ, సిఎస్ ఆర్ఒ డాక్టర్ శ్రీహరి, గ్రేడ్ వన్ నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, ఎపి గవర్నమెంట్ నర్సస్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భవాని, వరలక్ష్మి పాల్గొన్నారు.

పోర్టును సందర్శించిన అమెరికా కాన్సులేట్ జనరల్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అమెరికా కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ గురువారం విశాఖపట్నం పోర్టు అథారిటీని సందర్శించారు. పోర్ట్ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, పోర్టు విభాగాధిపతులు, సీనియర్ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పోర్టు విశేషాలను తెలియజేశారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT : VISAKHAPATNAM O.S. 35/2025

Between :
Sagiraju Veera Venkata Subba Raju & another ...Plaintiffs
And
M/s. V.R. Food and Services,
Rep. by its Managing Partner
Chanthati Chandra Shekar ...Defendant

SUMMONS

To, **The Defendant**:
M/s. V.R. Food and Services,
Rep. by its Managing Partner
Chanthati Chandra Shekar,
S/o. Venkata Ramana Murthy,
R/at D.No.63-2-153/1A, Indira Colony, Near Hanuman Temple, Sriharipuram, Malkapuram, Visakhapatnam.

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you and the suit stands posted to **30-12-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P.S. SUKUMAR & U. PRIYANKA,
Advocates, Visakhapatnam.

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 274/2022

Between :
కలకపల్లి రాజు ...వాది
మరియు
తిగిరిపల్లి విజయ భాస్కరరావు ...ప్రతివాది

To - ప్రతివాది:
తిగిరిపల్లి విజయ భాస్కరరావు,
S/o. ప్రసాదరావు, వయస్సు 53 సంవత్సరాలు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగి, Q నెంబర్: 224C, సెక్టార్ - 9, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, టౌన్షిప్, విశాఖపట్నం.

పై నెంబరు దావాలో, మీరు ప్రతివాది అయి ఉన్నారు. పై నెంబరు దావాలో కోర్ట్ వారు మీకు ఎన్ని సార్లు సమన్లు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమయినది. పై నెంబరు దావా పై మీకు ఎటువంటి అభ్యంతరములు వున్నా స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా గాని **ది.22-12-2025 తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** పై కోర్ట్ వారి ఎదుట హాజరు అయి తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావాను కోర్ట్ వారు తీర్మానించుదురని తెలియజేయడమయినది.

దేవులపల్లి V.N.S. సూర్యప్రకాశ రావు,
శ్రీమతి B. (D) ఉమాదేవి, న్యాయవాదులు,
డోర్.నెం.2-8-12/7, రామారావు పేట,
పెద్దాపురం, సెల్: 9392815822

IN THE HON'BLE COURT OF II ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM I.A.152/2019, I.A.792/2019 in O.S.450/2012

Between:
Dadi Sri Ramakrishna ...Petitioner/7th defendant
And
Konathala Suri Jaggarao (Plaintiff)
Pujari Hymavathi & others (Defendants) ...Respondents

To
R-8: Sri Pujari Syamsundar,
S/o. late Pujari Ganapathi Rao, Hindu, aged 45 years, Occupation Business, R/at D.No.37-3-1, Near old I.T.I., Visakhapatnam.
R-9: Sri Pujari Chandramouli,
S/o. late Pujari Ganapathi Rao, Hindu, aged 40 years, Occupation Business, Rest-do- ...Proposed Respondents 8 & 9

NOTICE FOR APPEARANCE BEFORE THE HON'BLE COURT IN THE IN THE INTERLOCUTORY APPLICATIONS BEING I.A.152/2019, I.A.792/2019.

It is hereby informed through this Notice being published in the News Paper, as per the orders of the Hon'ble Court to you, being Respondents 8 & 9 that the Petitioner filed the above numbered I.As i.e., I.A.152/2019 and I.A.792/2019 in O.S. 450/2012 claiming the reliefs mentioned there in and that as you are purposefully avoiding to receive the notices substitute service of notice was ordered as per the orders of the Hon'ble Court and the same is being issued through this publication. Therefore, you are hereby called up on to appear before the Hon'ble Court on **09-01-2026** at **10:30 A.M.,** either in person or through an Advocate for answering the claims made by the petitioners and your failure would entail that you are not interested to defend yourself and the I.A's would be heard and disposed off on merits according to law in your absence.

S. NARAYANA & I.V. MADHUSUDHANA RAO
Advocates, VSP, Cell: 9848079684

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL–CUM- V ADDITIONAL DISTRICT JUDGE COURT (WOMEN COURT), AT VIZIANAGARAM M.O.P. 340/2025

Between:
Gorle Satyam ....Petitioner
And
Sivaji Sunil Kumar and Others ....Respondents

R-1: Sivaji Sunil Kumar, S/o Sivaji Chandrasekhar 36 Years, Hindu, Driver of the Car B.No. AP/31/BY/1699, resident of 18-140, Kailashnagar, Gajuwaka, Visakhapatnam.

NOTICE

Please take notice that the above O.P., stands posted to **05.01.2026** for notice to the 1st respondent. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court.

If you not to appear on the said date the above matter will be decided expartee.

P.A.N. Raju
Advocate for the petitioner
Plot No.9, M.S.N. Colony
VIZIANAGARAM

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE VIZIANAGARAM I.A. 162/2022 :: O.S. 101/2019

Between:
Bodasingi Adinarayana ....Petitioner/Plaintiff
And:
Bodasingi Apparao (Died) and others ....Respondents/Defendants

To
R-6: Suvvada Bhavani, W/o Srinu, aged 34 years, Hindu, Housewife, Residing at Chinthalova, Near Anjaneya Swamy Statue, Yarada Road, Visakhapatnam

NOTICE

Take notice that the petitioner/plaintiff filed the above petition under Sec. 5 of the Indian Limitation Act, for adding you as 6th defendant in the suit being the legal representatives of the deceased 1st defendant and you are the 6th Respondent in the petition in I.A. 162/2022 and the said petition stands posted to 31-12-2025 for notice to you. If you got any objection in the above petition you can appear in person or through an advocate and file your objections if any on **31-12-2025 at 10-30 A.M** in the above Court.

L. SATYANARAYANA.
Advocate for the plaintiffs
VIZIANAGARAM-535002

మహా విశాఖ నగర పాలక సంస్థ
రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు సూచనలు

RC No. 427/G1/2021 **Dt. 12-12-2025**

కమీషనర్, మహావిశాఖ నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు శివశక్తినగర్ 60'-00' వైడ్‌రోడ్ నుండి హరిత ప్రాజెక్ట్ వుడా 100'-00' రోడ్ వరకు ప్రతిపాదిత రహదారి వెడల్పును 40'-00' & 60'-00' & 80'-00'గా రోడ్ అభివృద్ధి ప్రణాళికను G.O.Ms.No. 136, MA & UD Dt. 8-11-2021 ప్రకారం ఆమోదించారు. ఇందుపై ఈక్రింది ఉదహరించిన స్థలము సదరు మాస్టర్ ప్లాన్ రోడ్డులో ఉన్నందున మరియు రోడ్డు అనుసంధానం నిమిత్తం సేకరించవలసి యున్నది. అందుపై సదరు స్థల యజమానులకు G.O.Ms.No. 119, Dated 28-03-2017 మరియు దానిపై చేసిన సవరణల ప్రకారం టి.డి.ఆర్. మంజూరు చేయవలసియున్నది.

Sl No.	RDP No.		Name of the Applicant	Survey Number	Extent affected in Sq.Mts	Extent of TDR Proposed
1.	1/2021	L-2	Degala Suri babu, S/o. Adi Narayana	Sy No.76/1 of Madhurawada (v)	16.575	66.30
2.	1/2021	R-8	E.Lakshmi, W/o.Nagendra Kumar	Sy No.90/1D, 1E,1F of Madhurawada (v)	186.03	744.12
3.	1/2021	R-7	Koyyana Trimurthulu S/o. Ramu	Sy No.90/1P, of Madhurawada (v)	163.01	652.04
4.	1/2021	R-9	Pothina Kameswari W/o.Satyanarayana	Sy No.90/2P, of Madhurawada (v)	275.02	1100.08
5.	1/2021	R-6	Ankem Lakshmi Chandra Shekar S/o. Late Nageswararao	Sy No.90/1, of Madhurawada (v)	142.192	568.768

కావున ప్రభుత్వము వారు నూతనముగా సడలించిన నిబంధన ప్రకారము పైన తెలిపిన రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులుకు టి.డి.ఆర్. ఇచ్చు విషయమై ఏమైనా అభ్యంతరములు / సూచనలు ఉన్నయెడల జి.వి.యం.సి. ద్వారా ఈ నోటీఫికేషన్ వెలువడిన తేది నుండి 7 రోజులలోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు/సూచనలు మొదలగునవి లేనియెడల పై అభ్యర్థికి టి.డి.ఆర్. ఇచ్చు విషయమై నిబంధనల ప్రకారము ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.

కమీషనర్ తరుపున, జి.వి.యం.సి.



పట్టాభికి అభినందనలు తెలుపుతున్న 11వ వార్డు టిడిపి నాయకులు

పట్టాభికి అభినందనలు

ప్రజాశక్తి - ఆరిలోవ : తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులుగా చోడె వెంకట పట్టాభిరామ్ నియమితులైనట్లు ప్రచారం జరుగుతుండటంతో గురువారం ఆయన్ను 11వ వార్డు టిడిపి నాయకులు కలిశారు. వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో నాయకులు రాగతి అచ్యుతరావు, కాకి గంగరాజు, రేఖా జ్యోతి, ఎం.కృష్ణంరాజు, ఎం.అప్పారావు, మంగరాజు, శేఖర్, జయ, మజ్జి లక్ష్మి, లలిత, కార్యకర్తలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

రాముకు గంట్ల పరామర్శ

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన ఆరిలోవకు చెందిన సీనియర్ పాత్రికేయుడు రాము దంపతులను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఆరిలోవలోని వారి నివాసంలో గురువారం పరామర్శించారు. మారికివలస సమీపంలో జరిగిన ప్రమాదంలో రాము కుడిచేతి ఎముక దెబ్బతినగా, అతని భార్య కూడా గాయాల పాలయ్యారు. వారికి గంట్ల శ్రీనుబాబు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, యూనియన్లకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సాయం అందిస్తూ ఉంటానని చెప్పారు.

జాతీయ స్థాయి పోటీలకు లావణ్య

ప్రజాశక్తి -భీమునిపట్నం : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన జివిఎంసి మూడో వార్డుకు చెందిన కందుకూరి లావణ్య 2026 జనవరి 28వ తేదీన త్రివేండ్రంలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నెల్లూరులో ఈ నెల 10, 11 తేదీల్లో జరిగిన 44వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న లావణ్య 60 ఏళ్లపై బడిన మహిళల విభాగం లో 800, 200 మీటర్ల పరుగు పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాలు సాధించారు. 300 మీటర్ల హర్డిల్స్, 400 మీటర్ల రిలేలో రజత పతకాలు సాధించారు. దాదాపు 15 ఏళ్లగా పలు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ఎన్నో పతకాలు సాధించారు. అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో కూడా పాల్గొన్న ఈమె ఎన్నో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు లావణ్యను అభినందించారు.

ఆనందపురం ప్రైవేట్ స్కూల్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏర్పాటు చేశారు. మండలంలోని 13 ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గణేష్, ఉపాధ్యక్షునిగా రామారావు, కోశాధికారిగా రాధాకృష్ణ, జనరల్ సెక్రటరీగా చార్లెస్ కుమార్, జాయింట్ సెక్రటరీగా శ్రీధర్, మీడియా అడ్వయిజర్‌గా లెంక సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ నిబంధనలపై యాజమాన్యాలకు అవగాహన కల్పించడమే అసోసియేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలల మధ్య సమన్వయం పెంచుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.

సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు

జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్

ప్రజాశక్తి - ఆరిలోవ : నగరంలోని పలు ప్రాంతాలలో సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జివిఎంసి ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన ముడసర్లోవ, రాడిసన్ బ్లూ నుండి సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో జివిఎంసి ప్రధాన ఇంజినీరు సత్యనారాయణ రాజుతో కలిసి పర్యటించారు. బీచ్ రోడ్‌లో సబ్‌మెరైన్ ఎదురుగా టియు 142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం సమీపంలో 75 నుండి 100 మీటర్ల లోపు ఒక జాతీయ జెండా ఏర్పాటుకు అంచనాలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఆరోగ్యం ఎంతో అవసరమని, అందుకు నగరంలో ముడసరలోవ పార్కు చుట్టూ ఐదు కిలోమీటర్లు, రాడిసన్ బ్లూ హోటల్ సమీప ప్రాంతం నుండి సాగర్ నగర్ బీచ్ సమీప ప్రాంతం వరకు సైకిల్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధురవాడలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేశారు. ఈ పర్యటనలో జివిఎంసి పర్యవేక్షక ఇంజినీరు ఏడుకొండలు, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎస్సెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్- ఏపి యుఐఎఎంఎల్ రీజినల్ హెడ్ చేతన్, సహాయక ఇంజినీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి 8వ వార్డు పరిధి ఎండాడ, రుషికొండ, సాగర్ నగర్, వైఎస్ఆర్ లే-అవుట్, పాత మధురవాడ తదితర ప్రాంతాల్లో రూ.7.74 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.4.28 కోట్లతో 9 రోడ్లు, రూ. కోటితో 4 డ్రెయిన్లు, రూ.38 లక్షలతో 2 పార్కులు, రూ.1.60 కోట్లతో 2 శ్మశాన వాటికల ఏర్పాటు, రూ.46 లక్షలతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. భీమిలి నియోజకవర్గంలోని 9 జివిఎంసి వార్డుల్లో రూ.150 కోట్లకుపైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఒక్క నవంబరు నెలలోనే రూ.25 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. రూ.500 కోట్లతో మధురవాడకు మంచినీటి ప్రాజెక్టు, రూ. 465 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని చెప్పారు. సాగర్‌నగర్ బీచ్ బ్యూటిఫికేషన్ కోసం రూ.16 కోట్ల ప్రాజెక్టు డిజైన్ చేశామని, రూ.2.5 కోట్లతో సాగర్‌నగర్‌లోనే నైట్ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మధురవాడ ఐటికి కేరాఫ్ అడ్రస్‌గా మారనుందన్నారు. ఐటి సంస్థలన్నీ అందుబాటులోకి వస్తే దాదాపు లక్షన్నర నుంచి రెండు లక్షల మంది యువతకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, మంగాదేవి, చెట్టిపల్లి గోపి, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్ది పాల సంఘం అధ్యక్షునికి సన్మానం

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామ పాల సంఘం అధ్యక్షులు బుగత ప్రకాష్‌ను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం తన నివాసంలో సత్కరించి అభినందించారు. పాల సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రకాష్‌ను, డైరెక్టర్ కనకల గణేష్‌ను ఎమ్మెల్యే నివాసానికి తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాళ్ల నగేష్‌కుమార్ తీసుకెళ్లి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు కాళ్ల సన్యాసినాయుడు, రాజు వెంకటపతిరాజు చెరువు నీటి సంఘం అధ్యక్షులు నల్లి వెంకటగోవర్ధనగిరి పాల్గొన్నారు.



మద్దిపాల సంఘం అధ్యక్షుడ్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే గంటా

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-కొమ్మాది/ మధురవాడ : ఐదవ వార్డులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జివిఎంసి జోన్ 2 కార్యాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం నిర్వహించిన స్పెషల్ పిజిఆర్ఎస్‌లో కార్పొరేటర్ మొల్లి హేమలత వినతిపత్రం అందజేశారు. కొండవాలు ప్రాంతమైన శారదనగర్ కాలనీలో కొండ ఎగువ భాగంలో తాగునీటి నిల్వ ట్యాంకు నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, కొండ దిగువ ప్రాంతంలో కూడా నీటి సంపు నిర్మాణం చేపట్టి పైపులైన్ ద్వారా కొండవాలు ప్రాంతాల్లో ఉన్న గృహాలకు తాగునీరు అందించాలని హేమలత కోరారు. వార్డు పరిధిలోని స్వతంత్రనగర్, మారికవలస ఓజోన్ వ్యాలీ కాలనీలలో ప్రభుత్వం నిర్మించిన ఎన్‌టిఆర్ హుదూద్ ఇళ్లకు జివిఎంసి తాగునీరు అందించడానికి వెంటనే పైప్ లైన్లు వేయాలని, స్వతంత్ర నగర్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ మరమ్మత్తుల వల్ల కుళాయి నుండి నీరు సరిగా రావడంలేదని, ప్రధాన పైప్‌లైన్ మార్చాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ తాగు నీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.


ఎంఎల్‌పి పాఠశాలను సందర్శించిన డిఎల్

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం మండలం గంభీరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) భీమిలి సీనియర్ లెక్చరర్ అల్లావుద్దీన్ షేక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న గ్యారెంటీడ్ ఫండమెంటల్ లాంగ్వేజ్ అండ్ న్యూమరసి కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థులతో సహా విద్యార్థులందరూ జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై పూర్తి అవగాహన కలిగి ఉండడాన్ని ఆయన అభినందించారు. విద్యా ప్రమాణాలతో పాటు పాఠశాలలో పచ్చదనం, పరిశుభ్రతను చక్కగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈ రోజు నుంచి చాత్రోపాధ్యాయులు తమ శిక్షణలో భాగంగా గంభీరం పాఠశాలలో టీచింగ్ ప్రాక్టీస్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలోని బోధన-అభ్యసన సామగ్రి, ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా విధానాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు యువివి.ప్రసాద్, ఉపాధ్యాయులు లలితాదేవి, శివగంగ, వరలక్ష్మి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

10 లీటర్ల సారా సీజ్

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చందనాడ గ్రామానికి చెందిన దారా సత్య నూకరాజు తన బైక్ పై నాటు సారా తీసుకు వెళ్తుండగా బుధవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ సన్ని బాబు తెలిపారు. సీఐ మురళికు వచ్చిన సమాచారం మేరకు నిఘా పెట్టగా, రాజయ్యపేట నుండి చందనాడ వెళ్లే మార్గంలో 5 బాటిల్‌లలో 10 లీటర్లు నాటు సారాను బైక్‌పై తీసుకు వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నాటు సారా, బైకును సీజ్ చేసి సత్య నూకరాజును గురువారం రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.



అమ్మవారి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే వెలగపూడి

కనకమహాలక్ష్మిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి ఆరిలోవ కాలనీలో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారిని గురువారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దర్శించుకున్నారు. కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పంచామృత అభిషేకాలతో పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తురకపూడి బాలస్వామి, పోత్రకొండ ధర్మారావు, యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి, వడిసెల శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబు, శ్రీను, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని పెద్దిపాలెం, అప్పన్న కాలనీలో భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిఎస్‌టిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి - ఆరిలోవ : ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుంచి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని, సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి పార్లమెంటులో చట్ట సవరణకు కృషిచేయాలని, వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో రెండో శనివారం, ఆదివారం పండగ దినాలను సెలవు దినాలుగా ప్రకటించాలని, సింగిల్ టీచర్ల సెలవుల సమస్యను పరిష్కరించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు గురువారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్, గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు మాట్లాడుతూ, బోధనేతర పనులను రద్దుచేయాలని, జడ్‌పిపిఎఫ్ ఆన్‌లైన్ సమస్యలను పరిష్కరించాలని, సింగిల్ టీచర్ల సెలవులకు ప్రాధాన్యత ఇవ్వాలని, జివిఎంసిలో అర్హులైన ఎస్‌జిటిలకు తెలుగు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ తడాన అప్పారావు, కోశాధికారి కె.రాంబాబు, జిల్లా సహాయ అధ్యక్షులు విజయ కుమారి, కార్యదర్శులు ఎం.రామకృష్ణ, మహ్మద్ రిజ్వాన్, రాజునాయుడు, సిహెచ్.సంతోష్, వంగా రామలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి : విద్య వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో అనకాపల్లి డిఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ 2011 సంవత్సరానికి ముందు నియామకమైన టీచర్లను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. నాలుగేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ను అమలు చేసి, 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం డిఇఒ కార్యాలయ సూపరింటెండెంట్ రామలింగేశ్వర రావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవాధ్యక్షులు పంపనబోయిన వెంకట్రావు, కార్యదర్శులు గుత్తుల సూర్యప్రకాష్, శేషు, చైతన్య శీల, సీనియర్ నాయకులు స్వామి,అలివేలు, శరగడం జగ్గారావు, వేగి సూర్య ప్రకాష్, ఉప్పాడ రాము, మామిడి బాబూరావు, ఎల్లయ్య బాబు, రవి, తేజ్ వర్ధన్, జగ్గు బాబు పాల్గొన్నారు.



ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు అంబేద్కర్



తూనికలు, కొలతలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

తూనికలు, కొలతలపై అవగాహన

ప్రజాశక్తి-ఉక్కునగరం : జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ వారోత్సవాలలో భాగంగా గురువారం శ్రీనగర్‌లోని డీమార్ట్‌లో వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తూనికలు, కొలతలు, ప్యాకేజీ వస్తువులపై వినియోగదారులు కలిగి ఉండాల్సిన అంశాలు, ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఎంఆర్‌పి, నికర బరువు, తయారీ తేదీ, గడువు తేదీ వంటి అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలని వినియోగదారులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ గాజువాక సహాయ నియంత్రకులు ఎస్.ఎం.రాధాకృష్ణ, పరిశీలకులు కె. రాజారమేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌టిఎల్‌లో స్వచ్ఛతా పక్షోత్సవాలు

ప్రజాశక్తి- కరాస: స్వచ్ఛత మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అని ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ పేర్కొన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) ఆధ్వర్యాన ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు స్వచ్ఛతా పక్షోత్సవాలు నిర్వహించారు. పక్షోత్సవాలు ముగిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యతగా మార్చడానికి పక్షోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పక్షం రోజుల ప్రచారంలో ముఖ్యంగా క్యాంపస్‌ను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త లేకుండా చేయడం, నీరు నిలిచి ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. పరిశుభ్రత నిర్వహణపై శిక్షణ, ఉపన్యాసం, వ్యాస రచన, స్వచ్ఛత క్విజ్ పోటీలను ఉద్యోగులకు నిర్వహించినట్లు తెలిపారు. చెత్త, తగ్గించడం, పునర్వినియోగం అనే సూత్రాలపై అవగాహన కల్పించడానికి కార్యాలయ ప్రాంగణంలో, రామనాథ్ సెకండరీ స్కూల్‌లో వ్యర్థాల నుండి సంపదకు సంబంధించిన ప్రదర్శన, స్వచ్ఛత థీమ్ పెయింటింగ్ పోటీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ రాహుల్ దీక్షిత్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -గాజువాక : ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు కోరారు. హాస్పిటల్‌లో గురువారం ఎఎన్ఎంతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హాస్పిటల్ పరిధిలోని 11 సచివాలయాల్లో 25 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదేళ్ల లోపు పిల్లలు 3886 మంది ఉన్నట్లు గుర్తించామని, వారందరికీ పోలియో చుక్కలు వేయాలని కోరారు. మొదటి రోజు రాని వారికి, రెండు, మూడు రోజుల్లో కూడా ఇంటింటికి వెళ్లి సర్వే చేసి చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బద్రీనాథ్‌మూర్తి, అచ్యుతరావు, రాము పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన కటుమూరి సతీష్

ప్రజాశక్తి-సీతమ్మధార : తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని ఈ సందర్భంగా జగన్ కోరారు.



జగన్‌తో కటుమూరి సతీష్

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

పట్టించుకోని రెవెన్యూ అధికారులు



మొక్కలను తొలగించి కబ్జాకు సిద్ధం చేస్తున్న స్థలం

ప్రజాశక్తి -గాజువాక : కాకతీయ ఆర్చి సమీపం సర్వేనెంబర్ 83లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బానోజీతోటలో ఉంటున్న కొంతమంది వ్యక్తులు ఈ స్థలంపై కన్ను వేసి, కబ్జాకు వారం రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కబ్జాలో భాగంగా స్థలాన్ని చదును చేస్తున్నారు. ఆ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించి కబ్జా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని చదును చేస్తున్నప్పటికీ గాజువాక తహసీల్దార్ కార్యాలయ అధికారులు ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ సర్వే నెంబర్ పరిధిలో ఉన్న భూములకు ధరలు పెరగడంతో కబ్జాదారుల కన్ను పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై గాజువాక తహశీల్దార్ బి.శ్రీనివాసరావును వివరణ కోరగా, దర్యాప్తు చేయించి స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఎపిఇపిడిసిఎల్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి-సీతమ్మధార : వినియోగదారులకు మెరుగైన సేవలతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తూ విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్)కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) ఆధ్వర్యంలో 'ఎంపవరింగ్ గ్రోత్, ప్రిజర్వింగ్ రూట్స్ - ది పీఆర్ విజన్ ఫర్ 2047' నినాదంతో ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 47వ అఖిల భారత పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్- 2025లో ఎపిఇపిడిసిఎల్ ప్రతిష్టాత్మక భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి జాతీయ అవార్డు ను సాధించిందని సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మిడి పృథ్వీతేజ్ తెలిపారు. ఈ అవార్డులను ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, రాష్ట్ర స్పీకర్ రీతూ ఖండూరీ భూషణ్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్', పర్యావరణ అటవీశాఖ మంత్రి శుభోద్ ఉనియల్, పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్‌ల సమక్షంలో ప్రదానం చేశారని ఆయన వివరించారు. ఈ జాతీయ అవార్డును సంస్థ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్‌కు పిఆర్ఎస్ఐ జిఐఎస్ఎస్.వాసు అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీతేజ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహకారంతో ఇపిడిసిఎల్‌లో పలు రకాల పథకాల్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సదుపాయం లేని పివిటిజి గిరిజన ఆవాసాలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ గిరిజన న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ద్వారా, విద్యుత్ నెట్‌వర్క్, రహదారులు, రవాణా సదుపాయాలు లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర సామగ్రిని తరలించి, సుమారు 23 వేల గిరిజన కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించామని తెలిపారు.



అవార్డు అందుకుంటున్న సిఎమ్‌డి

ఎన్ఎడి పరిధిలో రేపు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-మాధవధార : ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2 పరిధి ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్‌లో దుర్గాపురం, కాకానినగర్, ఎన్ఎడి ఫీడర్‌పై విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం ఈ నెల 20వ తేదీ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషన్ డిఇఇ బికె.నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎడి, వినోద్‌నగర్, మాధవధార ఉడా లే-అవుట్, దుర్గానగర్, కాకానినగర్, విమాననగర్, వినోద్ నగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులకు గమనించి సహకరించాలని కోరారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-సీతమ్మధార : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే విష్ణుకుమార్ గురువారం పంపిణీ చేశారు. జివిఎంసి 25, 44, 47 వార్డులకు సంబంధించిన బాధితులకు రూ.9,80,000 చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు చికిత్సకు సంబంధించిన బిల్లులు తమ కార్యాలయంలో అందజేస్తే కొంతమేరకు సిఎం రిలీఫ్ ఫండ్‌ను అందేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, కంటిపాము కామేశ్వరి, సారిపల్లి గోవింద్, శ్యామల దీపిక, వెంకటేష్, వాసు, ప్రసాదు, అనిల్, నాగమణి, అరుణ, అరుణ్‌బాబు, జగదీష్, కిషోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్టూన్లు వేయడంలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-సీతమ్మధార : వికాసం (విశాఖ కార్టూనిస్ట్ సంఘం) ఆధ్వర్యంలో యువతకు కార్టూన్లు వేయడంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వికాసం కన్వీనర్లు బి.హరివెంకటరమణ, కోరాడ రాంబాబు తెలిపారు. 13 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులకు సెలవు దినాల్లో కార్టూన్స్ వేయడంలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల యువతీయువకులు పూర్తి వివరాల కోసం 9866084124, 8247526737 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

గంటా గ్రీవెన్స్‌లో కొండ్రు మురళి వినతి

ప్రజాశక్తి -మధురవాడ : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మధురవాడ జోనల్ ఆఫీస్‌లో గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు సమస్యపై వినతి ఇచ్చేందుకు రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ వచ్చారు. మురళీమోహన్‌కు పి.ఎం.పాలెంలో బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (బిట్స్) కాలేజీ ఉంది. దీనికి సమీపంలోని శ్మశానం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శ్మశానానికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ గంటాకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు, చిక్కాల విజయ్‌బాబు, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, పివి.నరసింహం పాల్గొన్నారు.

తాడి గ్రామాన్ని తరలించాలని ఆందోళన

- జిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేయాలి
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి డిమాండ్



సిఐటియు ఆధ్వర్యాన నిరసన వ్యక్తం చేస్తున్న తాడి గ్రామస్తులు

ప్రజాశక్తి - పరవాడ: ఫార్మా కాలుష్యంతో అల్లాడుతున్న తాడి గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని సిఐటియు ఆధ్వర్యంలో తాడి గ్రామంలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గసభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కాలుష్య కోరల్లో చిక్కుకొని తాడి ప్రజలు తీవ్రమైన అనారోగ్యసమస్యలతో అల్లాడుతున్నారని, వెంటనే గ్రామాన్ని తరలించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు కాలుష్యకారకం కావడంతోపాటు, పర్యావరణం దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలుష్య కారక వాయుకాలుష్య గాఢతతో ప్రజలు గ్రామంలో ఉండలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనకాపల్లి జిల్లా పర్యటన సందర్భంగా తాడి గ్రామాన్ని తరలిస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి సత్య నారాయణ, సిఐటియు నేతలుఎస్ వెంకటలక్ష్మి, కుమారి, పార్వతి, లక్ష్మీ, నాయకత్వంలో ఆందోళన చేశారు

ఎఫ్‌డిఐ పరిమితి పెంపుపై నిరసన


నిరసన చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ప్రజాశక్తి-అనకాపల్లి : బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 100శాతం పెంచడాన్ని నిరసిస్తూ స్థానిక ఎల్ఐసికార్యాలయం దగ్గర గురువారం భోజనం విరామ సమయంలోఉద్యోగులు, అధికారులు, ఏజెంట్లు, పట్టాదారులు నిరసన చేపట్టారు. ఎల్ఐసి మూడు నాలుగు తరగతి ఉద్యోగులు సంఘం రూరల్ ఉపాధ్యక్షుడు జెఎన్ శాస్త్రి మాట్లాడుతూ, భారతీయ భాగస్వామ్య అవసరం లేకుండా చేసేందుకే పూర్తి విదేశీ కంపెనీలకు అనుమతించడానికే 100శాతం ఎఫ్డిఐ అనుమతిని ఇచ్చిందన్నారు. బేస్ యూనిట్ కార్యదర్శి ఎ.శ్రీనివాసు మాట్లాడుతూ, ఇన్సూరెన్స్ చట్ట సవరణ ఇన్సూరెన్స్ కంపెనీలను, నాన్ ఇన్సూరెన్స్ కంపెనీలలో కలపడం ఐఆర్‌డిఏ కు అపరిమిత అధికారాలు ఇవ్వడం, ఏజెంట్ల రిజిస్ట్రేషన్, సులభం చేయడం, విదేశీ రీఇన్సూరెన్స్ కంపెనీలకు మూలధనం రూ. 5000 కోట్ల నుండి రూ.వెయ్యి కోట్లకు తగ్గించడం వంటి సంస్కరణలు జాతీయకరణకు 1956 ముందున్న స్థితికి బీమా రంగం దిగజారుతుందని విమర్శించారు. బీమా చట్ట సవరణలను నిర్ణయాన్ని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

సమస్యలపై ఆసుపత్రి కార్మికుల నిరసన

ప్రజాశక్తి- అనకాపల్లి : ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లోని బోధనాసుపత్రులు, వైద్యకళాశాలలో శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడోట ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం విశాఖ అక్కయ్యపాలెంలో కార్మికశాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, జాయింట్ లేబర్ కమిషనర్ రామారావుకు వినతిపత్రం సమర్పించారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ, కార్మిక సంఘం నాయకులు ఆకుల భవాని, లక్ష్మీ, వడ్డాది అప్పలరాజు, ఈశ్వర్ రావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకుఈనెల 19న శుక్రవారం ఉదయము 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఎఇఇ చంద్రశేఖర్ తెలిపారు. 33 కెవి లైన్ల మరమ్మతులు, నిర్వహణ కారణంగా చౌడువాడ మల్లం పాలెం గ్రామాలకు విద్యుత్ ఉండదనితెలిపారు.

జాతీయ సమైక్యత శిబిరానికి కృపాచంద్

ప్రజాశక్తి -చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం వాలంటీరు,కళాశాల విద్యార్థి బల్లంకి కృపాచంద్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రత్న భారతి డి మాల్యాద్రి బి పిచ్చమ్మ అభినందించారు. . ఎయు ఎన్ఎస్ఎస్ అధికారి డి సింహాచలం పాల్గొన్నారు.

చంద్రబాబుకు అవార్డుపై హర్షం


చంద్రబాబుతో సాయికృష్ణ

ప్రజాశక్తి- మునగపాక: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అనే ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించడం తెలుగుజాతికి గర్వకారణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. గురువారం మాట్లాడుతూ పారిశ్రామిక రంగ సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వానికి ఈ అవార్డు నిదర్శనమన్నారు. పారిశ్రామికవేత్తలు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నతస్థాయి జ్యూరీ సీఎం చంద్రబాబును ఈ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. చంద్రబాబు దూరదృష్టి, విజన్, నాయకత్వానికి ఈ అవార్డు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

మొదటి నాలుగున్నర గంటలు అత్యంత కీలకం

- స్ట్రోక్‌ను ముందుగా గుర్తిస్తే ప్రాణరక్షణ
- న్యూరాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్


డాక్టర్ పవన్‌కుమార్

ప్రజాశక్తి - అనకాపల్లి : మనిషి దైనందిన జీవన విధానంలో మార్పు, చెడు అలవాట్లు కారణంగా స్ట్రోక్ వస్తుందని, ఈ సమయంలో రోగికి మొదటి నాలుగున్నర గంటలు అత్యంత కీలకమని, సత్వరమే వైద్యం అందించడం ద్వారా రోగి కోలుకునే అవకాశం ఉందని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ రుద్రభట్ల అన్నారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడుతూ, రక్త సరఫరాలో అడ్డంకులు కారణంగా స్ట్రోక్ వస్తుందన్నారు. గతంలో వృద్ధులకు మాత్రమే వచ్చేదని ఇప్పుడు యువత, చిన్నపిల్లల్లో కూడా లైఫ్ స్టైల్ ఆహార వ్యవహారాల్లో తగిన జాగ్రత్తలు లేకపోవడం వల్ల వస్తుందన్నారు. జన్యుపరంగా రక్తం గడ్డ కట్టడం, బీపీ, షుగర్, వివిధ రిస్క్ ఫ్యాక్టర్లు కూడా స్ట్రోక్‌కు కారణమన్నారు. ప్రాథమిక లక్షణాలు కనిపించిన వెంటనే వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించాలన్నారు. పెద్దవారిలో ఈ స్ట్రోక్ వస్తే త్వరగా గుర్తించవచ్చని, అదే చిన్నపిల్లల్లో వస్తే పిల్లలు డల్‌గా ఉంటారన్నారు. అలాగే గర్భిణుల్లో రక్తంలో మార్పుల వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎన్‌జిఒ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్, : ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ యలమంచిలి తాలూకా యూనిట్ గురువారం యలమంచిలి ఎపిఎన్‌జిఒ భవన్‌లో నిర్వహించారు. అన్ని పదవులకు ఒక్కో నామినేషన్ దాఖలు కావడంతో కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైందని రిటర్నింగ్ అధికారులు పీలా నారాయణ రావు, కొంతం శ్రీనివాస్ ప్రకటించారు.

యలమంచిలి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ కమిటీ అధ్యక్షులుగా తంటపురెడ్డి నాగేశ్వరరావు, కార్యదర్శిగా కె అప్పలనాయుడు, అసోసియేటెడ్ అధ్యక్షులుగా ఎస్ఎస్‌వివిఎన్ రాజు (శ్రీను శీలపరశెట్టి), ఉపాధ్యక్షులు మహేశ్వరరావు, రమణ బాబు, అశోక్, మోహన్ రావు, సన్యాసమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరి నానాజీ, సంయుక్త కార్యదర్శులుగా తిరుమలరావు, అప్పలకొండ, నాగేశ్వరావు, సన్యాసమ్మ, సంయుక్త కార్యదర్శిగా రేవతి, కోశాధికారిగా సుబ్బారావు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అనకాపల్లి జిల్లా ఎపిఎన్‌జిఒ కమిటీ అడ్‌హక్ ఛైర్మన్ పీలా సూర్యనారాయణ, కన్వీనర్ డి శేషుకుమార్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు.

అబాకస్ పోటీలలో 'భార్గవి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కశింకోట : జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో తాళ్లపాలెం భార్గవి విద్యామందిర్ పాఠశాల, విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన మూడో తరగతి విద్యార్థిని గామిని శార్దూల్ విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యాడు. రెండో తరగతి విద్యార్థి ముల్లి రాజ్ కుమార్ రైజింగ్ స్టార్ అవార్డు సాధించాడు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు జిల్లా స్థాయి అబాకస్ సర్టిఫికెట్స్ అందించారు. ఈ విజయంపై పాఠశాల కరెస్పాండెంట్ డి. రవి, ప్రిన్సిపాల్ లక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

రేషన్‌కు పరేషాన్

ప్రజాశక్తి- దేవరాపల్లి: ..అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీ పాలబంద గ్రామానికి చెందిన 23 గిరిజన కుటుంబాలు ప్రతి నెలా రేషన్ బియ్యం కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం నుంచి జీనబాడు డిపో వరకు పది కిలోమీటర్లు దూరం కాలినడకన వెళ్లి రేషన్ తెచ్చుకుంటున్నామని వాపోతున్నారు. రవాణా సౌకర్యాలు లేకపోవడంతో రానుపోను 20 కిలోమీటర్లు దూరం బరువులు మోసుకుంటూ అడవిబాటలో ప్రయాణం చేయడం ఇబ్బందిగా ఉందని ఆవేదన చెందుతున్నారుపాలబంద వాసులు రేషన్‌కు పడుతున్న కష్టాలను గుర్తించి, సమీపంలో స్టాక్ పాయింట్ లేదా మొబైల్ వాహనం ద్వారా పాలబంద గ్రామంలోనే సరుకులు పంపిణీకి చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి - యలమంచిలి : పాడిరైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బి.రామ్మోహన్ వివరించారు. గురువారం 'రాష్ట్రీయ గోకులం మిషన్' ఆధ్వర్యంలో సోమలింగపాలెంలో 'లేగ దూడల ప్రదర్శన'లో పాల్గొన్నారు. ప్రదర్శనలో 60 లేగదూడలు పాల్గొనగా, ఉత్తమమైన మూడింటికి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో అచ్యుతాపురం వెటర్నరీ సహాయ సంచాలకులు డాక్టర్ సిహెచ్ గణేశ్, సోమలింగపాలెం పశువైద్యాధికారి డాక్టర్ కన్నయ్య, దిమిలి వైద్యాధికారిణి డాక్టర్ శిరీష, మొబైల్ వెటర్నరీ క్లినిక్ డాక్టర్ హరిప్రియ, అసిస్టెంట్ కిశోర్ రైతుసేవా కేంద్రం సిబ్బంది, నాయకులు, రైతులుపాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి - కశింకోట : స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈనెల 20న కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్ స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జిల్లా స్థాయి అధికారులు పరిశీలించారు, హెలిప్యాడ్, సభావేదిక ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు, కూటమి నాయకులు గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణ మూర్తి పొన్న గంటి అప్పారావు, కర్రి సత్య నారాయణ, బలిజ ముసిలి నాయుడు, ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, నైనంశెట్టి రమణ రావు గల్లా రాజు, అప్పికొండ అప్పారావు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలించాలని నిరసన

ప్రజాశక్తి -.అనకాపల్లి : అనకాపల్లి నగరం నడిబొడ్డున జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డ్ తరలించాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాతరపల్లి వీరు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం అనకాపల్లి నెహ్రూ చౌక్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డుతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరు యాదవ్ మాట్లాడుతూ అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ క్లీన్ చేయాలని వాకర్స్, పుర ప్రజలు, ప్రజాసంఘాలు, మీడియా ఎన్నో నెలలుగా మొత్తుకున్నా పట్టించుకోని జీవీఎంసీ అనకాపల్లి జోనల్ అధికారులు, ఇపుడు సిఎం చంద్రబాబు పర్యట నేపథ్యంలో శుభ్రతా పనులు చేపడుతున్నారన్నారు. నగరం నడిబొడ్డున డంపింగ్ యార్డ్ చెత్తను తరలించడానికి విశాఖపట్నం నుంచి అదనంగా వాహనాలు పెట్టి మరీ తరలిస్తున్నారన్నారు. 13ఏళ్లుగా ప్రజలకు నరకాన్ని చూపిస్తున్న డంపింగ్‌యార్డును దీన్ని శాశ్వతంగా తరలించాలన్న ప్రజల ఆవేదనను ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని కోరారు..

పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకారం


పాలకవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్యే కొణతాల, పీలా తదితరులు

ప్రజాశక్తి -అనకాపల్లి : మండలంలోని చింతనిప్పుల అగ్రహారం పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకారం గురువారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా అధ్యక్షులుగా బంటు రవి, డైరెక్టర్లుగా గనిరెడ్డి రాజు, జెర్రిపోతుల రమణ ప్రమాణస్వీకారం చేయగా, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ 1955లో ఏర్పడిన సహకార బ్యాంకు నేడు సుమారు 14.21 కోట్లు టర్నోవర్‌కు చేరిందని, ప్రస్తుత అధ్యక్షులు బంటు రవి హయాంలో రూ.30 కోట్ల టర్నోవర్‌కు చేరాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏపిఐఐసి డిసి ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర, డిసిసిబి ఛైర్మన్ కోన తాతారావు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు రేబిస్ వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి 82 వార్డులో వీధి కుక్కలకు జీవీఎంసీ సిబ్బంది సహాయంతో గురువారం పశు వైద్యులు, సిబ్బంది ర్యాబిస్ టీకాలు వేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు, పశు సంవర్ధక శాఖ జెడి రామ్మోహన్ సూచనల మేరకు అనకాపల్లి ఎడిహెచ్ డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో 20 వీధి కుక్కలకు రాబీస్ టీకాలు వేశారు. 10 వీధి కుక్కలను కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం జీవీఎంసీ వ్యాన్‌లో తరలించారు.

21న రక్తదాన శిబిరం



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకొని ఈనెల 21 ఆదివారం రక్తదాన శిబిరం, పేదలకు దుస్తులు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎస్ఇసి సభ్యులు బోదేపు గోవింద్ తెలిపారు. యలమంచిలి పట్టణ కార్యాలయంలో గురువారం సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. యువకులు, పార్టీ అభిమానులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, బొడ్డేడ ప్రసాద్ పాల్గొంటారన్నారు .కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపాలిటీ అధ్యక్షులు బొద్దాపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు దూది నరసింహమూర్తి, సంతోష్ వైయస్సార్ పార్టీ నాయకులు వర్మ, పిల్లా త్రినాథ్, మాబు, కోరుబిల్లి శ్రీను, నాయుడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -సబ్బవరం : మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ పాత సబ్బవరం శివారు, గంగిరెడ్ల కాలనీలో గురువారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు జనసేన నేతల ఆధ్వర్యంలో పర్యటించారు. ఈసందర్భంగా డ్రైనేజీలు, రోడ్లుతదితర సమస్యలను స్థానికులు వారి దృష్టికి తేగా ఎమ్మెల్యే దృష్టికితీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపిటిసి గొర్లి చైతన్య, జనసేన నేతలు ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, ఎంపిటిసిఇ బైలపూడి దేముడు బాబు, గొర్లి కుమార్ స్వామి, బంతి కోళ్ల పద్మ, టి శేఖర్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై పోరాటాలు

ప్రజాశక్తి- తగరపువలస : పెన్షనర్ల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్నట్లు పెన్షనర్ల సంఘం నాయకులు సుధాకర్ తెలిపారు. స్థానిక చిట్టివలస జ్యూట్ మిల్లు కల్యాణ మండపంలో జ్యూట్ మిల్ పెన్షనర్ల సంఘం, ఆల్ రిటైర్డ్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు కానూరు రాంబాబు ఆధ్వర్యంలో ఇపిఎఫ్ 95 ఫెన్షనర్ల డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు సుధాకర్, బాబూరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి ఢిల్లీ వరకూ పలు పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంభిస్తున్నాయన్నారు. దామోదర్ బాబాజీ, మోర అప్పలరాజు, ఎఐటియుసి నాయకులు కొండపు ఈశ్వరరావు, చిల్ల అప్పారావు, సభ్యులు పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం రాత్రి పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఎపిఐపిఆర్‌పిఎ అనకాపల్లి డివిజన్ అధ్యక్షులు అధ్యక్షతన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనకాపల్లి డివిజన్ బ్రాంచ్ సిహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనకాపల్లి డివిజన్ సెక్రెటరీ కె రాజారావు, ఎస్సార్ ఎల్ఎస్ న్ మూర్తి మాట్లాడారు. ఈ స ందర్భంగా రాష్ట్ర సంఘ అధ్యక్షులుగా ఎన్నికైన కె రాజారావును సత్కరించారు. పెన్షనర్ల ప్రాథమిక హక్కులు, సమస్యల పరిష్కారానికి . కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి పెన్షనర్ల సంఘాలన్నీ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

65 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని వారాడ గ్రామంలో గురువారము శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ఆప్తయాలజిస్ట్ దీపిక 65 మంది కంటి రోగులకు పరీక్షల నిర్వచించి అందులో 20 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వెంటనే ప్రత్యేక బస్సులో తరలించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కోట్ల రాంబాబు సెక్రెటరీ మామిడి రమణ, సభ్యులు విన్నకోట ఆనందరావు. క్యాంపు కోఆర్డినేటర్ సిహెచ్ అశ్వని కుమార్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యలమంచిలి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

మండల పరిషత్ అత్యవసర సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రాజాన శేషు

ప్రజాశక్తి - యలమంచిలి : అన్ని విధాలా అనుకూలమైన ప్రాంతం యలమంచిలి కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గురువారం మండల పరిషత్ అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎంపిపి రాజాన శేషు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఒ ఆర్‌టి నెంబరు 1491 ప్రకారం నక్కపల్లి కేంద్రంగా కొత్తగా ప్రతిపాదించిన రెవెన్యూ డివిజన్‌లో 8 మండలాలను కలుపుతుండగా, వాటిల్లో నక్కపల్లి, పాయకరావుపేట,కోటవురట్ల మూడు మండలాలకు మాత్రమే నక్కపల్లి అనుకూలమని, మిగిలిన మండలాలకు దూరాభారం అవుతుందన్నారు. అన్ని పరిపాలనా విభాగాలు అనకాపల్లిలో ఉండి, కేవలం రెవెన్యూ డివిజన్ మాత్రం నక్కపల్లిలో ఉండడం ప్రజామోద్యం కాదని తీర్మానంలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఒక మండలం ఒక రెవెన్యూ డివిజన్‌లోను, మరో మండలం మరో రెవెన్యూ డివిజన్‌లోను విభజించే ప్రసక్తి లేదన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక, అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి మండలాలు ఒకే రెవెన్యూ డివిజన్‌లో ఉంటాయన్నారు. ఇటీవల ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన హోంమంత్రి అనిత పాల్గొన్న డిఆర్‌సి సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ విజ్ఞప్తి మేరకు కొత్త రెవెన్యూ డివిజన్‌కు యలమంచిలి కేంద్రమే అనుకూలమని ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వానికి తెలియజేశారన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా రెవెన్యూ డివిజన్ కోసం పాటుపడదామన్నారు. కార్యక్రమంలో వైస్ఎంపిపి శిలపరశెట్టి ఉమాగణేశ్, ఎంపిడిఓ కె.ఎస్.కొండలరావు, ఏఓ శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు నూకేశ్వరరావు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధన సమితితో సమావేశం

అనంతరం రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు సోమేశ్వరరావు, మళ్ల కొండబాడు, ఆడారి పూరీ జగన్నాథ్‌తో కార్యాచరణ గురించి చర్చించారు. పార్టీలకతీతంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి- దేవరాపల్లి: మండలంలోని బోయిలకింతాడ సీయోను ప్రార్ధన మందిరంలో మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ దండే జాన్‌విక్టర్ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు క్రిష్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం బిషప్ డాక్టర్ పి. విజయ్ కుమార్, వైసిపి మండల అధ్యక్షులు, బూరె బాబురావు పాల్గొని క్రిస్టమస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చీరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో బొబ్బిలి రాము, పాస్టర్లు డేవిడ్ లివింగ్‌స్టన్, ఎస్. రవికుమార్, యబ్బేజు, ఎస్.సుధాకర్, జి.ప్రసాద్, జ్యోతిమ్మ, ఎన్.మణెమ్మ పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి గుండాల జంక్షన్లో కళాశాల బాలికల వసతిగృహంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు, అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. నటభూషణ్ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడ అప్పారావు హెచ్‌డబ్ల్యుఒసుజాత అబ్దుల్ కలాం సేవా సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ ఆడారి పవన్, బహస్పతి, అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ క్రిస్మస్ క్యాప్ లు బిస్కెట్లు, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

వెటరన్ అథ్లెట్ శత్రుఘ్నుకు సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : 45వ మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ కిల్లో శత్రుఘ్నును ఘనంగా సత్కరించారు గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రులో జరిగిన పోటీల్లో. జావిలిన్ త్రో, ట్రిపుల్ జంప్‌లో గోల్డ్ మెడల్స్, డిస్కస్‌త్రోలో సిల్వర్ మెడల్ మొత్తం మూడు మెడల్స్ సాధించి, వచ్చే ఫిబ్రవరి నెలలో మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జరిగే జాతీయ వెటర్నన్ పోటీలకు అర్హత సాధించారన్నారు. . ఈ సందర్భంగా కళాశాలలో శత్రుఘ్నును ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ బాబు, కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ శ్రీధరాల కష్ణ పేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె వి ఎస్ నాయుడు, సూపరింటెండెంట్ పి. అనురాధ అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



వినతిపత్రం ఇస్తున్న ఉపసర్పంచ్ వెన్నెల సన్యాసిరావు

'మన పల్లెకు మన ఎమ్మెల్యే'లో పంచకర్ల

ప్రజాశక్తి- పరవాడ :మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న పంచకర్ల (మండలంలోని ఈ బోనంగి, పి బోనంగి, వెన్నెలపాలెం గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యక్తిగత, గ్రామ సమస్యలైను ప్రజల నుంచే నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించి, సమయపాలనతో అమలు చేస్తామని తెలిపారు.

సమావేశంలో ఎంపిడిఒ రమేష్ నాయుడు, సర్పంచ్‌లు బొడ్డపు శ్రీనివాసరావు, బండారు కల్పనా రాజశేఖర్, వెన్నెల అప్పారావు, ఉపసర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, టీడీపీ మండల అధ్యక్షులు కన్నూరి వెంకటరమణ, పైలా జగన్నాధరావు, గొంతిన రాము, మాసరపు అప్పలనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు బిగిడి రామగోవింద, మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావు, వర్రీ పరదేశి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కేఎన్ఆర్, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, పరవాడ సర్పంచ్ సరిపరపు అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సెల్‌ఫోన్లు పంపిణీ

మండలంలో ఈ బోనంగి పంచాయతీ బొద్ధపువాని పాలెం, పి బోనంగి, వెన్నెలపాలెం గ్రామాలలో 'అంగన్వాడీలకు ఎమ్మెల్యే పంచకర్ల స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిడిపిఒ లలిత కుమారి, ఈ.బోనంగి గ్రామ సర్పంచ్ బొడ్డపు శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసి పైల జగన్నాథ రావు, టిడిపి మండల అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ, జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు బిగిడి రామ గోవింద, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, అట్ట సన్యాసి అప్పారావు, బోద్దపు వెంకటరమణ, పావని, అంగన్వాడీ సూపర్వైజర్ శ్యామల కుమారి పాల్గొన్నారు.

గ్రామసమస్యలపై వినతి

వెన్నెలపాలెం గ్రామంలో నెలకొన్న సమస్యలపె ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు స్థానిక ఉపసర్పంచ్ వెన్నెల సన్యాసిరావు వినతిపత్రాన్ని సమర్పించారు. పదినెలలుగా పనిచేయని ఆర్ఒ ప్లాంట్ బాగు చేయాలని, 44ఎ ఆర్టీసీ బస్ సర్వీసు పునరుద్ధరించాలని, అనకాపల్లి ముత్యాలంపాలెం బస్సు సర్వీసులు కొనసాగించాలని, వాహన మరమ్మతుతో సరిగా సాగని చెత్తసేకరణ సమ్యను పరిష్కరించాలని కోరారు.

21వ రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-.అనకాపల్లి : అనకాపల్లిలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారంి 21వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొణతాల హరినాథ్ బాబు మాట్లాడుతూ రైతు బజారు ఎప్పుడు ప్రారంభించేది తేదీని ప్రకటించాలని, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షలో గోర్లు వెంకటేశ్వరరావు, అడ్లబోయిన నారాయణ రావు, ఎల్లపు రామ శేషు పాల్గొనగా వారికి వేగి సూరిబాబు, పి భాస్కరరావు, ఆయుర్వేదిక్ డాక్టర్ ఎస్ ప్రకాష్ సంఘీభావాన్ని తెలిపారు.

రేషన్ సక్రమ పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి- దేవరాపల్లి: ప్రతి నెలా కార్డుదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని రేషన్ డీలర్లకు తహశీల్దార్ పి. లక్ష్మీదేవి సూచించారు. గురువారం డీలర్ల సమావేశంలో మాట్లాడుతూ, వృద్ధులు, దివ్యాంగులకు ప్రతినెలా ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించాలని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించాలన్నారు. సిఎస్‌డిటి రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ కె. అప్పారావు పాల్గొన్నారు.

జీవన ప్రగతి పండగపై అవగాహన

ప్రజాశకి- దేవరాపల్లి :మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన ప్రగతి పండగపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం డిఎస్ఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు, వైద్యుడు, న్యాయవాది, సైనికుడు, వ్యాపారవేత్త, వ్యవసాయదారుడు వివిధ వృత్తిదారుల వేషధారణలు విద్యార్థులతో వేయించి, వారి గొప్పతనాన్ని వివరించారు. నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ, శ్రీనివాసరావు, జగన్ మనోహర్, పద్మావతి, కొండమ్మ, సోమలమ్మ, సుగుణ కుమారి పాల్గొన్నారు.

పిడిఎస్ఒ నిరసన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -చోడవరం : పిపిపి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ పిడిఎస్ఓ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు సెమినారును విజయవంతం చేయాలని ఈ సంఘం నాయకులు కోరారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సంబంధిత పోస్టర్లను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పిడిఎస్ఒ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ లోక్‌సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నీతి ఆయోగ్ దిశా నిర్దేశం మేరకు గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు అనుమతి పొంది ఐదింటిని ప్రారంభించిందన్నారు. అయితే అందులోనే ఎ,బి,సి పేరుతో 107, 108 జీవోలను తీసుకొచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో సీట్ల అమ్మకానికి వైసిపి ప్రభుత్వం తెరతీసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఈ జిఒలను రద్దుచేసి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడుపుతామని మెడికల్ కాలేజ్‌లను నిర్వహించి, ప్రభుత్వ కోటాలో సీట్లను భర్తీ చేస్తామని యువగళం పాదయాత్రలో హామీనిచ్చిన నారా లోకేష్ దాన్ని తుంగలో తొక్కి పిపిపి విధానమని ప్రైవేటుకు కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. తక్షణమే ఆ ప్రక్రియ విరమించుకోవాలని డిమాండ్ చేశారు

టిడిపి అధ్యక్ష, కార్యదర్శులకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న ఎలమంచిలి టిడిపి నేతలు

ప్రజాశక్తి -యలమంచిలి టౌన్: మంగళగిరి తెలుగు దేశం పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల శిక్షణలో గురువారం యలమంచిలి పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు, ప్రధాన కార్యదర్శి గెంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలి, వచ్చే స్థానిక ఎన్నికలలో ఎలా విజయం సాదించాలి అనే దానిపై దిశానిర్దేశం చేశారని సన్యాసి నాయుడు తెలిపారు. గురు,శుక్రవారాలు రెండు రోజులు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



చీడికాడలో ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఇఒ, ఎస్ఐ

ప్రజాశక్తి-చీడికాడ:ఆలోచనలు ఉన్నత స్థాయిలో ఉంటే విద్యార్థులు నూతన ఆవిష్కరణలు కనుగొనవచ్చునని విద్యాశాఖ అధికారి బొంజుబాబు, ఎస్సై బి.సతీష్ అన్నారు. చీడికాడ మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 65 విద్యార్థులు పాల్గొని తొమ్మిది విభాగాల్లో నమూనాలను ప్రదర్శించారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది . ఈ కార్యక్రమంలో చుక్కపల్లి ప్రధాన ఉపాధ్యాయులు వెంకట రమణ, గోవింద, సోమేష్, దేవుడి నాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట:రోలుగుంటలో నిర్వహించిన మండల సైన్స్ ఫెయిర్‌లో బిబి.పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో సాడి ధూన్సీ, కసిరెడ్డి మౌనికలు చెడు కొలస్ట్రాల్ మంచి కొలెస్ట్రాల్ అనే ప్రాజెక్టుతో గ్రూప్ విభాగంలో పాల్గొని ప్రసంసలు అందుకొని జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. విద్యార్థినుల ప్రతిభ పట్ల ప్రధానోపాధ్యాయులు ఎస్‌వి. చంద్రశేఖరరావు ఆనందం వ్యక్తం చేశారు. సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్‌వి.ప్రభాకర్, జె.సుగుణలు సహకారంతో వీటిని రూపొందించారు.

కశింకోట : కశింకోట మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో నరసింగబిల్లి హైస్కూల్ విద్యార్థులకు రెండు బహుమతులు వచ్చాయి, సమీకృత వ్యవసాయం సుస్థిర వ్యవసాయానికి సోపానం, చిరు ధాన్యాలతో కలిగే ఆరోగ్యం నమూనాలు బహుమతులు దక్కించుకోవడంతోపాటు జిల్లాస్థాయికి ఎంపికయ్యాయి. విద్యార్థులను హెచ్‌ఎం రవి కుమార్, సైన్స్ టీచర్ బివి లక్ష్మి అభినందించారు.

.సబ్బవరం.: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఎనిమిది ఉన్నతపాఠశాలలకు చెందిన విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఉత్తమమైన వాటిని గుర్తించి జిల్లాస్థాయికి ఎంపిక చేశామనినిక ఎంఇఒ ఎన్.లక్ష్మణరావు తెలిపారు. హెచ్ఎం ఎస్.తిరుపతి రావు, ఉపాధ్యాయులు లు పాల్గొన్నారు.



రోలుగుంటలో...

కె కోటపాడు: స్థానిక జడ్పీ హైస్కూల్లో మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ఎంపిపి రెడ్డి జగన్మోహన్ ప్రారంభించారు. మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి గ్రూప్ విభాగంలో 30, వ్యక్తిగత విభాగంలో ఆరు, టీచర్ కేటగిరీ నుండి రెండు ప్రదర్శనలు పాల్గొన్నాయి. గ్రూప్ విభాగంలో ఏడు ఇతి వృత్తాలలో హై స్కూల్స్ వారీగా ఎ.కోడూరుకు సుస్థిర వ్యవసాయం, కె.కోటపాడుకు వేస్ట్ మేనేజ్మెంట్, ఎమర్జింగ్ టెక్నాలజీ, వాటర్ కన్జర్వేషన్ అలాగే కేజీబీవీ కె.కోటపాడుకు రిక్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్, చౌడువాడకు గ్రీన్ ఎనర్జీ, గొండుపాలెంనకు హెల్త్, హైజిన్ లో, ప్రథమ స్థానంలు పొందారు. వ్యక్తిగత విభాగంలో కె.కోటపాడు, మేడిచర్ల హై స్కూల్స్ ప్రథమ స్థానం పొందారు. టీచర్ కేటగిరీలో కె.కోటపాడు, మేడిచర్ల జడ్పీ హై స్కూల్స్ మొదటి స్థానం పొందారు. ఆయా నమూనాలులు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పాల్గొంటారు. ఎంఇఒ కూనిరెడ్డి సత్యనారాయణ, డివిడి. ప్రసాద్, హెచ్ఎం. పద్మావతి పాల్గొన్నారు.



సబ్బవరంలో తిలకిస్తున్న ఎంఇఒ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న నాయకులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని కొత్తఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను టీడీపీ సోషల్ మీడియా(ఐటీడీపీ) మండల అధ్యక్షులు కొల్లి గణేష్ తన సొంత నిధులతో గురువారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఇటువంటి స్టడీ మెటీరియల్ అందించడం మంచి పరిణామమన్నారు. ఈ పుస్తకాలను తన సొంత నిధులతో అందజేసిన కొల్లి గణేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొల్లి గణేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందించడం తమ బాధ్యతగా భావిస్తూ భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లి రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ కొల్లి గోవిందరావు, గొలుగొండ మండల తెలుగు యువత అధ్యక్షులు అల్లు రమణ, గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి శివకుమార్, ఉపాధ్యక్షులు తమరాన నాగరాజు, స్కూల్ ఛైర్మన్ భీమిరెడ్డి రాజులనాయుడు, వైస్ ఛైర్మన్ శెట్టి సత్యవతి, నాయకులు శేషుకుమార్, జి.చిన్నబాబు, సింహచలం, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



అంత్యక్రియలు చేస్తున్న కుమార్తె

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని తిమ్మాపురం శివారు కోనవానిపాలెం గ్రామంలో తండ్రికి తలకొరివి పెట్టి ఋణం తీర్చుకున్నదో ఓ తనయ. వివరాల్లోకి వెళితే కోనవానిపాలెం గ్రామానికి చెందిన కొర్ని తాతబ్బాయికి నలుగురు కుమార్తెలు ఉన్నారు. అనారోగ్యం కారణంగా తాతబ్బాయి గురువారం మరణించడంతో ఆయన పెద్ద కుమార్తె లక్ష్మి ఆయనకు తలకొరివి పెట్టింది. లక్ష్మికి బంధువులు, గ్రామస్తులు తోడుగా నిలిచి అంత్యక్రియలలో సహాయ పడ్డారు.

జగన్‌ను కలిసిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-బుచ్చయ్య పేట:మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుచ్చయ్యపేట వైసీపీ నేతలు కలిశారు. బుధవారం సాయంత్రం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి జగన్ భేటీ అయ్యారు. జడ్పీటీసీ దొండా రాంబాబు, మండల అధ్యక్షుడు జోగా కొండబాబు, సర్పంచ్ గోపిశెట్టి శ్రీనివాస్, రవి, తదితరులు జగన్‌ని కలిశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ వివరాలు జగన్‌కు వివరించినట్లు వారు తెలిపారు.



జగన్‌ని కలిసిన దొండా రాంబాబు, అమర్‌నాథ్



స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

రాజుబాబుకు ఘన నివాళి

ప్రజాశక్తి-గొలుగొండ :సిపిఐ నాయకులు మాకిరెడ్డి రాజుబాబు 27వ వర్ధంతిని గురువారం చోద్యం గ్రామంలో నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజుబాబు స్థూపం వద్ద జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో ప్రజా సమస్యలపై రాజుబాబు నిరంతరం పనిచేశారన్నారు. సాగు హక్కు పట్టాలు ఇవ్వాలని ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు.మండల కార్యదర్శి జి.రాధాకృష్ణ మాట్లాడుతూ,విద్య వైద్యం, పరిశ్రమలను ప్రభుత్వపరంగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల కార్యదర్శి డి.భవాని, సిపిఐ కార్యవర్గ సభ్యులు మేకా భాస్కరరావు, బి.అప్పలనాయుడు పి.ప్రసాద్, ఎం.పెదబాబులు, పి.అప్పలకొండ, ఎం.విజయ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గొలుగొండ:మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి వి.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిఒ శ్రీగౌరి, ఎంఇఒ సత్యనారాయణ చేతుల మీదుగా పల్స్ పోలియో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ఈ నెల 21న ప్రతీ సచివాలయం, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు టీకాలు వేయించాలని చెప్పారు. దీనిపై ఆశ వర్కర్లకు, వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని అందరు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు.



తిరువీధుల్లో ఊరేగుతున్న శ్రీనివాసుడు

వైభవంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి -నక్కపల్లి: ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో వైభవంగా గురువారం సప్పరం వాహనంపై తిరువీధి సేవను అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకన్న ఉత్సవమూర్తులను సప్పరం వాహనంపైన, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలోను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు పీసపాటి శేషాచార్యులు, నండూరిరాజ గోపాలాచార్యులు, పవన్, ఆలయ ఇన్ స్పెక్టర్ కూర్మేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు టీకాలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని మేజర్ పంచాయతీ ఏఎల్.పురంలో వీధి కుక్కలకు పిచ్చి క్కు వ్యాధి టీకాలు వేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో 140 వీధి కుక్కలకు ఈ టీకాలను వేశారు. కృష్ణదేవిపేట పశువైద్యాధికారి శిరీష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎల్.పురం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న సిబ్బంది

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: మండలంలోని ఎస్టి జోసెఫ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు – అప్రమత్తంపై జిల్లా సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ, అరకు సీఐ ఎల్ హిమగిరి గురువారం గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలన్నారు. ఆన్లైన్ ట్రేడింగ్ పేరుతో, నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, టెలిగ్రామ్ మోసాలపై వివరించారు.

సచివాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో ఉద్దండపురం సచివాలయాన్ని గురువారం డిప్యూటీ ఎంపీడీవో కె గిరిజా జ్యోతి సందర్శించారు. సచివాలయ ఉద్యోగుల హాజరు, రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో చర్చించారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఉద్యోగులకు సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ

ఉత్తేజంగా సిఐటియు మహాసభ ప్రచారం

ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు విశాఖలో జరుగనున్న సిఐటియు 18వ అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం పలుచోట్ల పోరాట ఘట్టాలతో ఫొటో ఎగ్జిబిషన్, కళా ప్రదర్శనలు చేపట్టారు. తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఈ మహాసభ విశేషాలను వక్తలు వెల్లడించారు. జనవరి 4న జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

-ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

- భీమిలి, ఆనందపురంలో బైకు ర్యాలీ
- పలుచోట్ల పోరాట ఘట్టాలతో ఫొటో ఎగ్జిబిషన్, కళా ప్రదర్శనలు


భీమిలిలో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు


ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

భీమునిపట్నం / తగరపువలస : సిఐటియు అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తగరపువలస, భీమిలి, ఆనందపురం ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని యూనియన్ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి జెండా ఊపి ప్రారంభించారు. భీమిలిలో స్థానిక చిన్న బజారు జంక్షన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్, గంట స్తంభం, డైట్ జంక్షన్ వరకు సాగింది. ఆయా కార్యక్రమాల్లో యూనియన్ సహాయ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, నాయకులు రవ్వ నరసింగరావు, మండల అధ్యక్షులు నీలాతి రాము, నాయకులు పల్లా పెంటరాజు, అప్పకొండ పోలయ్య, సంకురిబోతు రామప్రసాద్, రాంబాబు, పలువురు ఆటో, ముఠా, తోపుడు బండ్ల కార్మికులు పాల్గొన్నారు

ములగాడ : మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అఖిలభారత మహాసభ సందర్భంగా కార్మిక నేతలు వివిధ పోరాటాలు, ప్రభుత్వ విధానాలు అంశాలపై ఫొటో ఎగ్జిబిషన్‌ను హెచ్‌పిసిఎల్ లేబర్ గేటు, షిప్ యార్డ్ గేటు, మల్కాపురం బస్ స్టాప్, శ్రీహరిపురం వాకింగ్ పార్కు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. హెచ్‌పిసిఎల్ లేబర్ గేటు వద్ద కార్యక్రమానికి పి.పైడిరాజు, కె.పెంటారావు, జి.నరేష్, షిప్‌యార్డు వద్ద కార్యక్రమానికి ఎస్.ప్రసాద్, విక్టరీ ప్రసాద్, రామచంద్రరావు, మల్కాపురంలో కార్యక్రమానికి ఎ.సత్యారావు, ఎస్ఎస్.అప్పారావు, శ్రీహరిపురం వాకింగ్ పార్కు వద్ద కార్యక్రమానికి కె.రమణ, కె.నూకరాజు నాయకత్వం వహించారు. సిఐటియు పోరాటాలు, ఉద్యమాలు విజయాలు, ప్రభుత్వ విధానాల ఫొటో ఎగ్జిబిషన్ వేలాదిమంది ప్రజలు, కార్మికులు తిలకించారు. సిఐటియు జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

మాధవధార : సిఐటియు మహాసభల సందర్భంగా కంచరపాలెం మెట్టు వద్ద సైన్స్ ఎగ్జిబిషన్, మేజిక్ షో నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు, కళాకారులు పలు ప్రదర్శనలు నిర్వహించారు. గాజు పెంకులపై నడుచుకుంటూ వెళ్లి చూపించారు. తలపైన నిప్పంటించి టి మరగబెట్టారు. హారతి కర్పూరాన్ని చేతిలోనూ, నోట్లోనూ వెలిగించారు. నీళ్లతో దీపాలు వెలిగించారు. మట్టిలో నీరు చల్లడం ద్వారా అగ్గిపుల్లతో అంటిస్తే నిప్పు వచ్చేలా చేశారు. ఐస్‌గడ్డ మీద పాలు మరగబెట్టారు. ఇవన్నీ మాయలు, మంత్రాలు కాదని కేవలం సైన్స్ అని ప్రజలకు వివరించారు. మూఢనమ్మకాలను పూర్తిగా విడనాడాలని, సైన్స్‌ను నమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమాలను వందలాది మంది ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శ్రావణ్‌కుమార్, ఒ.అప్పారావు, నాయకులు ఎమ్.ఈశ్వరరావు, బి.సింహాచలం, సిపిఎం జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, నాయకులు బి.పద్మ, ప్రజానాట్యమండలి కళాకారులు కె.రాంబాబు, జి.శ్రీనివాసరావు, విజయ, సిఐటియు నాయకులు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఆకట్టుకున్న మ్యాజిక్ షో


విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో

టెన్త్ విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి -నక్కపల్లి:రాష్ట్రస్థాయిలో 10వ తరగతి విద్యార్థుల కోసం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నిష్ణాతులైన వారితో తయారు చేయించిన మోడల్ పేపర్స్ పుస్తకాలను నక్కపల్లి మండలంలో అన్ని హై స్కూల్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని మండలం యుటిఎఫ్ నాయకులు వెల్లడించారు. గురువారం నక్కపల్లి మండలంలో 12 ఉన్నత పాఠశాలల్లోను, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా విద్యార్థులకు వీటిని అందజేసారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ , ఈ మోడల్ పేపర్‌లు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు గారా రాజబాబు, ప్రధాన కార్యదర్శి కళింగ సతీష్, జిల్లా గౌరవ అధ్యక్షులు పి వెంకట్రావు, మండల గౌరవ అధ్యక్షులు డిఆర్‌కే శాస్త్రి, కోశాధికారి దుర్గాప్రసాద్, సహాధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, సత్యనారాయణమూర్తి, నానాజీ, నాయక్, ప్రవీణ్, శ్రీకాంత్, రాజేష్, అప్పారావు పాల్గొన్నారు.


ఆందోళన చేపడుతున్న నేతలు, విద్యార్థులు

ప్రయివేటీకరణపై ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి-యస్.రాయవరం:ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయవద్దని అడ్డురోడ్డులో ర్యాలీ నిర్వహించినట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడంతో ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే నడపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి సొంత భవనం కేటాయించాలన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు సొంత భవనం కేటాయించక పోవడం దారుణమన్నారు.జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, లక్ష్మణ్, దివ్య, పుష్ప, భవాని, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి- నక్కపల్లి:మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బి చైతన్య ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎరువు గుంతలు, ఇంకుడు గుంతలు,100 రోజుల కుటుంబాలు, ఫామ్ పాండ్స్ మొక్కలు నాటడం వంటి అంశాలపై గ్రామాలు వారిగా వీఆర్పీలతో చర్చించారు. వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా ఇంకుడు గుంతలు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. బాధ్యతగా విధులు చేపడుతూ సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో భాగ్యలత పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ చైతన్య

కనకమహాలక్ష్మి ఆలయానికి భక్తుల తాకిడి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పాత నగరం బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసం ఆఖరి గురువారం వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈసారి దేవస్థానం అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్ల భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగలేదు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్‌లో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెల్లవారుజామునే కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత వేద మంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. సుమారు 20 వేల మంది అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జివిఎంసి సహకారంతో మంచినీటి సరఫరా చేశారు. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు నిర్వహించారు.


కనకమహాలక్ష్మి బ్యాంకు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు పాత నగరంలో నూతనంగా ఏర్పాటైన కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు టౌన్ కొత్త రోడ్డు శాఖ ఆధ్వర్యంలో ఉదయం నుంచి మజ్జిగ, చిల్లర నాణేల పంపిణీ చేపట్టారు. భక్తులు, స్థానిక వ్యాపారులు బ్యాంకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజరు కె.విశ్వనాథం, డిప్యూటీ మేనేజరు జె.శంకర్ పాల్గొన్నారు.


నాటికలోని ఓ సన్నివేశం

ఆకట్టుకున్న బహుభాషా నాటకోత్సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కళాభారతి ప్రాంగణం నాటక రంగ కళాభిమానులతో గురువారం నిండిపోయింది. ధన్యోస్మి, ముళ్ళ తీగలు ప్రదర్శనలకు ఆహూతులు ప్రశంసలు కురిపించారు. రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వేమలి త్రినాథరావు సారథ్యంలో మంగళవారం ప్రారంభమైన ఈ బహుభాషా నాటకోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరిరోజు స్నిగ్ధ రాసిన ధన్యోస్మి నాటకాన్ని డాక్టర్ వేమలి త్రినాథరావు - డి.హేమా వెంకటేశ్వరి దర్శకత్వంలో రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ సభ్యులు ప్రదర్శించారు. రెండో నాటికగా దండు నాగేశ్వరరావు రాసిన ముళ్ళ తీగలు నాటికను నవరస థియేటర్ ఆర్ట్స్ సభ్యులు ప్రదర్శించారు. దీనికి పివిఆర్.మూర్తి దర్శకత్వం వహించగా నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్.యశ్వంత్, ఎ.నారాయణ, డి.మదన్, ఎన్.తేజ, కె.జిగ్నాస్, ఎన్‌వికె.సాయి, కె.నిరుపం, ఎం.మదీనా నటించారు. ఈ ప్రదర్శనలకు ముందు జానపద, కోలాట నృత్యాలను రాజేశ్వరి బృందం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పలువురిని ఈ సందర్భంగా సత్కరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత ఏదీ?

ప్రజాశక్తి- రావికమతం: ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నేటికి ఉద్యోగ భద్రత లేదు. క్వాలిఫికేషన్ ఆధారంగా ప్రమోషన్లు, జీతాల పెంపుదల, బదిలీలుగాని లేకపోవడం దారుణమని రావికమతంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన పని ఆధారంగానే మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు ప్రగతిని చూపించుకునే పరిస్థితి ఉంటుంది. గ్రామస్థాయిలో కొండలు, రాళ్లు, రప్పలు, కాలువలు, వాగులు, వంకలు, చెరువులు అన్న తేడా లేకుండా కష్టించి పనిచేసిన వారికి పనికి తగ్గ వేతనం లేక, ఉద్యోగ భద్రత లేక, పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 20 ఏళ్లుగా పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు అనారోగ్యంతో విధుల్లో మృతి చెందిన కుటుంబాలకు ఎటువంటి ఆధారం ప్రభుత్వం నుంచి లేదు.కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం క్వాలిఫికేషన్, సీనియారిటీ ప్రకారం పదోన్నతలు, జీతాలు పెంపుదల పలు అలవెన్సులు కల్పిస్తారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రం కల్పించిన దాఖలాలు లేవు. భద్రత లేని ఉద్యోగంతో దిన దిన గండంలా, ప్రతిరోజు బిక్కుబిక్కుమంటూ పనిచేస్తుంటారు. ఏ క్షణంలో నైనా అధికారులకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు కోపం వచ్చిన ఆ రోజే ఉద్యోగం ఊడుతుంది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు పలువురు కోరుతున్నారు. గ్రామస్థాయిలో ఉపాధి శ్రామికులకు జాబు కార్డులు ఇచ్చిన దగ్గరనుంచి, వారికి పనులను గుర్తించడం, పని కల్పించడం, పేమెంట్ ఇప్పించడం చేస్తుంటారు.గ్రామస్థాయిలో చేయించిన పనుల ఆధారంగా నూటికి 60 శాతం ఉపాధి శ్రామికులకు, 40 శాతం మెటీరియల్ గ్రాంటుగా నిధులు ఉపయోగిస్తున్నారు. మెటీరియల్ గ్రాంటును ఆయా గ్రామాలలో బిల్డింగ్స్, డ్రైన్స్, సిసి రోడ్లు, తదితర వాటికి ఉపయోగిస్తారు. ఈ విధంగా అన్ని రకాల పనులకు ఉపయోగించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు మాత్రం కనీసం గుర్తింపు, గౌరవం, భద్రత లేకపోవడం దారుణమని పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమను గుర్తించాలని వారు కోరుతున్నారు.